జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 31 | మార్చి | 2026 ◆ పేజీలు : 5

## బౌద్ధ స్తూపం అభివృద్ధికి
# కేంద్రం దృష్టి సారించాలి

- జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్ లో చేర్చాలి లోక్సభ లో ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రఘు రాంరెడ్డి



**నేలకొండపల్లి, ప్రజా జ్యోతి :** దక్షిణభారతదేశంలో కెల్లా అతిపెద్దదైన బౌద్ధక్షేత్రం అభివృద్ధి పై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి కోరారు. సోమవారం లోక్సభ లో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఈ ప్రాచీన వారసత్వ

మిగతా 2 లో...



# పండుగ వాతావరణంలో గ్రామసభ నిర్వహించాలి

- గ్రామసభ నిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి
- ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలి
- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామసభ నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** స్థానిక పండుగ వాతావరణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ గ్రామ సభ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామసభ నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ,పి.శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2న ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించాలని అన్నారు. గ్రామసభ నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని అన్నారు. మండల స్థాయి అధికారులను వివిధ గ్రామ పంచాయతీల్లో నిర్వహించే గ్రామసభలలో పాల్గొనేలా ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.మండల ప్రత్యేక అధికారులు కూడా గ్రామ సభ కార్యక్రమంలో

మిగతా 2 లో...

# ఖమ్మం జిల్లాలో బోటనీ కోర్స్ ప్రవేశపెట్టండి... ఎమ్మెల్యే రాగమయి



- ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు యూనిఫామ్,షూస్ ఏర్పాటు చేయండి
- విద్యావ్యవస్థపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి మార్చి30(ప్రజా జ్యోతి )** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో జీరో ఎన్రోల్మెంట్తో మూతపడిన పాఠశాలలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతగా తీసుకున్న తర్వాత,ఆ స్కూల్లో సైతం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి, జీరో ఎన్రోల్మెంట్

మిగతా 2 లో...

# రోడ్డు భద్రత పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి - వైరా ఏసీపీ

**ఖమ్మం వైరా మార్చి 30 ప్రజా జ్యోతి :** ప్రజలు రోడ్డు భద్రతను పాటించి తమ అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవాలని వైరా ఏసిపి సారంగపాణి అన్నారు. సోమవారం వైరా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన అరైవ్ – అలైవ్ అనే నినాదంతో రోడ్డు భద్రత సదస్సు నిర్వహించారు.ప్రజల సహకారం రోడ్డు భద్రతలో కీలకమని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు



ప్రమాదాలను తగ్గించి, ప్రాణనష్టాన్ని నివారించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,రాజకీయ పార్టీల నాయకులు, ప్రజల్లో చైతన్యం

మిగతా 2 లో...

# ఓపెన్ స్కూల్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 27 వరకు ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణ
- తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఓపెన్ స్కూల్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 27 వరకు జరిగే తెలంగాణ

మిగతా 2 లో...

## పండుగ వాతావరణంలో గ్రామసభ నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు.ప్రజా ప్రతినిధులందరు గ్రామ సభల్లో పాల్గొనే విధంగా ఆహ్వాన పత్రికలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి గత 2.5 సంవత్సరాల కాలంలో అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన ప్రింటెడ్ మెటీరియల్ అందించాలని కలెక్టర్ తెలిపారు. అభయహస్తం గ్యారంటీ పథకాలు, సన్న బియ్యం సరఫరా వంటి అనేక పథకాలకు సంబంధించిన వివరాలు గ్రామ సభలో ప్రజల ముందు వినిపించాలని అన్నారు. పండుగ వాతావరణంలో గ్రామ సభలు జరగాలని, దానికి అనుగుణంగా ఎల్.ఈ.డి. స్క్రీన్,సౌండ్ సిస్టం, స్టేజీ డెకరేషన్ ఉండాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర గీతంతో గ్రామ సభ ప్రారంభం అవుతుం దని, అనంతరం సీఎం సందేశం, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్ర మాల వివరాలు తెలియజేయడం, వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయడం, లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవడం, ప్రజా ప్రతినిధుల సందేశంతో కార్యక్రమం ఉండాలని తెలిపారు. గ్రామ పంచాయతీ సభ నిర్వహ ణకు ప్రతి గ్రామానికి బడ్జెట్ వచ్చిందని, ఈ నిధులు వినియోగిస్తూ గ్రామసభ కార్య క్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, పంచాయతీ అధికారి ప్రత్యేకంగా గ్రామ సభల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్ర మంలో డి ఆర్ ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా,జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధసూస్థం అభివృద్ధికి కేంద్రం దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి...)

కట్టడాన్ని సంరక్షించేందుకు తక్షణ చర్యలు అవసరమని పేర్కొన్నారు. దక్షిణ భార తదేశంలో ముఖ్యమైన బౌద్ధ వారసత్వ క్షేత్రంగా నిలిచిందని పేర్కొన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన క్షేత్రం వద్ద సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ క్షేత్రం ఇప్పటికి నిర్లక్ష్యానికి గురవతుందని ఆవేదన 'వ్యక్తం చేశారు. సరైన రహదారులు. సూచిక బోర్డులు, పారిశుద్ధ్యం, భద్రత వంటి మౌళిక సదుపాయాలు లేవన్నారు. సంరక్షణ లోపంతో "నిర్మాణాలు దెబ్బతింటున్నా యని కూడ సూచించారు. పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమగ్ర సంరక్షణ చేపట్టాలని, స్థలంలో మ్యూజియం మరియు ఇంటర్ప్రెటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ను కోరారు. అలాగే బౌద్ధ పర్యాటక వల యంలో నేలకొండపల్లి ప్రాంతం ను చేర్చాలన్నారు. దేశ, విదేశ పర్యాటకులను ఆకర్షించటం తో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రా యపడ్డారు. ఈ వారసత్వ కట్టడాన్ని పరిరక్షిస్తూ, తెలంగాణలో సాంస్కతికయ పర్యాటకంను అభివృద్ధి చేయటానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు.

## ఓపెన్ స్కూల్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి...)

ఓ పెన్ స్కూల్ సొసైటీ ఎస్.ఎస్.సి., ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఖమ్మం జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 8 పరీక్షా కేంద్రాలలో 1594 మంది అభ్యర్థులకు ఓ పెన్ 10వ తరగతి పరీక్షలు, 1755 మంది అభ్యర్థులకు ఓ పెన్ ఇంటర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్. సెక్షన్ పెట్టాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని అన్నారు. ప్రశ్నా పత్రాల తరలింపుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని,ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఉండాలని అన్నారు. పరీక్ష కేంద్రం వద్ద ఏఎన్ఎం లతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు అనువుగా బస్సులు నడి చేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా,టాస్ జిల్లా కో ఆర్డినేటర్ కే మంగపతి రావు,సూపరింటెండెంట్ చావా శ్రీని వాస్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, పోలీస్, ఎన్పిడి సిఎల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బర్తడే వేడుకల్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు



**చింతకాని మార్చి 30 ప్రజా జ్యోతి ప్రతినిధి:** షేక్ సైదులు చింతకాని మండల పరిధిలో తిరుమలా పురం గ్రామానికి చెందిన ఐతం తిరుపతిరావు (జోసఫ్ ) ఆవిలా దంపతులు చిన్న కుమారుడు అనూత్ కుమార్ బర్తె్డ వేడుకలు వారి ఇంటి ఆవరణంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతి థిగా గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనూత్ కుమార్ కు బర్త్ డే విషెస్ చెప్పి కేక్ కట్ చేసి,అక్షింతలేసి ఆశీర్వదిం చారు.గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావడంతో పాటు, గ్రామస్తుల వ్యక్తిగత వేడుకల్లో సర్పంచ్ పాల్గొనడం గ్రామ ప్రజల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుంది. ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమ డుగు వీరబాబు, ఉప సర్పంచ్ గోగుల నాగమణి,నాలుగో వార్డ్ సభ్యులు చాపల మడుగు మధు, బల్లి జయరాజ్, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పాటించి ప్రాణాలు కాపాడు కోవాలి - వైరా ఏసీపీ



(మొదటి పేజీ తరువాయి...)

తీసుకురావాలన్నారు. వాహనదారులు సురక్షితంగా గమ్యం చేరడం, ప్రాణాలతో ఇంటికి చేరడం అనే లక్ష్యంతో ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్, సీట్ బెల్ట్, డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రాముఖ్యతపై వైరా పోలీస్ స్టేషన్ లో కౌన్సిలర్లు,సర్పంచులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులను ఆహ్వానించి, ప్రమాదాల నివారణ గురించి చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ లోతుగా ప్రమాదాల గణంకాలను వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిరోజు 18 మంది రోడ్డు ప్రమాదాల్లో మర ణిస్తున్నారని, దేశవ్యాప్తంగా 370 మంది మరణిస్తున్నారని, ప్రపంచవ్యాప్తంగా 3500 మంది మరణిస్తున్నారని, పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ రికార్డుల లెక్కల్ని ఆయన వివరించారు. కాళ్లు చేతులు విరిగిన ప్రమాదాలు, తీవ్రమైన కోమా స్టేజి ప్రమాదాలు కాకుండానే మరణాల సంఖ్య మాత్రమే వివరిస్తుంన్నాని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఇంత తీవ్రంగా ఉండటంతో తెలంగాణ డిజిపి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ప్రజల్లో రోడ్డు భద్రత అవగాహన తప్పనిసరిగా పెరగాలని సూచించారు. అదేవిదంగా మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ప్రయాణం చేసే టప్పుడు వాహనదారులు తీసుకునే జాగ్రత్తలే సురక్షితమైన గమ్యానికి రక్ష అని అన్నారు. టాక్టర్లకు, లారీలకు,ఆటోలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాల న్నారు. సిట్టింగు కెపాసిటీ మించి, ఓవర్ లోడుతో ఆటోల్లో ప్రయాణం సురక్షితం కాదని సూచించారు. ఆటో, టాక్టర్ డ్రైవర్లు విపరీతమైన సౌండ్ తో పాటలు పెట్టి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకట వరప్రసాద్, ఎస్ఐ పుష్పాల రామారావు, మరో ఎస్సై పవన్ వివిధ గ్రామాల సర్పంచులు, వైరా మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ వైరా మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మెప్మా మహిళలు, లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత ఎస్సై హరిత



**కల్లూరు మార్చి 30 ప్రజా జ్యోతి** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని కల్లూరు మండల ఎస్సై డి. హరిత అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రజల్లో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం విస్తృత అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ఎస్సై మాట్లాడుతూ ముఖ్యంగా రోడ్డు భద్రత నియమాలను పైన అవగా హన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి అన్నారు. మద్యం సేవించి సిగరెట్ తాగుతూ సెల్ఫోన్ వాడుతూ రోడ్డుపై ప్రయాణం చేస్తూ ఉంటారు ఆ విధంగా ప్రయాణం చేయటం చాలా ప్రమాదకరమని వాహనదారులు దృష్టిలో ఉంచుకోవాలని మనల్ని నమ్ముకుని ఇంటిదగ్గర మన కుటుంబం ఉంది అని ఆలో చన చేయాలని సూచించారు తప్పనిసరిగా ద్విచక్ర వాహనదారులందరూ హెల్మెట్ ధరించడం బాధ్యతగా భావించాలని కోరారు. యువత అధిక స్పీడుతో రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు ప్రాణాలు కోల్పోతున్నారు రోడ్డుపై ప్రయా ణించే హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి నిర్లక్ష్యంగా డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీటు బెల్టు వినియోగం లేకపోవడం వంటి కారణాలవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చునని సూచించారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమన్నారు సురక్షిత ప్రయాణం సంతోషకర గమ్యం అనే లక్ష్యంతో అందరూ కలిసి పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపుతూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు హెడ్ కానిస్టేబుల్ గౌస్, కానిస్టేబుల్ జగదీష్, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో బోటనీ కోర్స్ ప్రవేశపెట్టండి...

(మొదటి పేజీ తరువాయి...)

పాఠశాలలను ప్రారంభించి పాఠశాలలు నడిపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అసెంబ్లీలో అన్నారు. ఖమ్మం జిల్లాలో బోటనీ కోర్స్ ప్రవేశ పెట్టాలని, ప్రభుత్వ పాఠశాలలో మోటివేషన్ క్లాసెస్ ఏర్పాటు చేయాలని, ఇన్స్పైర్ అండ్ ఇగ్నేట్ మోటివేషన్ తరగతులు మా నియోజకవర్గంలో పెట్టామని, దాని ద్వారా విద్యార్థులకు విలువలు భవిష్యత్తు ఎలా ఉంటుంది అనేది తెలుసుకున్నారని, ఈ విధంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మోటివేషన్ క్లాసెస్ ఏర్పాటు చేయా లని, సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలలు ప్రారంభించిన రోజే విద్యార్థులకు యూనిఫాం,పుస్తకాలు అందించిన ఘనత కాంగ్రెస్ దేనని, విద్యార్థుల యూని ఫామ్ స్వయం సహాయక సంఘాలకు అప్పగించడం వారికి ఉపాధి కల్పిం చడం లో కాంగ్రెస్ ఉపాధి చూపించిందని, గత ప్రభుత్వం హయాంలో దొడ్డిబియ్యం, పురుగుల అన్నం తో విద్యార్థులు చాలా ఇబ్బంది పడేవారు అని,అలాంటిది ఇప్పుడు సన్న బియ్యం తోటి చక్కటి భోజనం తయారు చేస్తు న్నారని, మేము కూడా పరిశీలించి విద్యార్థులతో కలిసి ఎన్నోసార్లు భోజనం చేశామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం డైట్,మెస్చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. పాఠశాలలకు బడిబాట ద్వారా ఎన్రో ల్మెంట్ పెరిగిందని, పాఠశాలలో వర్కర్స్ ను ఏర్పాటు చేసిన ఘనత మనదేనని, ఫ్రీ పవర్, ఇంటర్మీడియట్ బ్రేక్ ఫాస్ట్ వంటి బృహత్తర పథకాలతో ,విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, సుమారు 25 కిలోమీటర్ల నుంచి తిని,తినక కళా శాలకు వస్తున్న వారికి ఎంతో ఉపయోగప డుతుందని,కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టే పథకాలు విద్యార్థి భవిష్యత్తు బాటకు పునాదులు వేస్తాయని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రతి నియోజకవర్గానికి ఒకటి మంజూరు చేశారు కాబట్టి, మా నియోజకవర్గంలో భూమి పరిహారం అందిస్తే వెంటనే నిర్మాణ కార్యక్రమాలు చేపడతామని అసెంబ్లీలో తెలిపారు. దివ్యాంగులకు ఇ.వి వాహనాలు అందించటం గొప్ప విషయం అని,ప్రతి విద్యా ర్థికి రూ..2 వేల రూపాయలు స్కాలర్షిప్ రావడం వారికి ఉపయోగపడుతున్నా యని, దీని ద్వారా తల్లిదండ్రులకు భారం తగ్గుతుందని, మా నియోజకవర్గంలో సుమారు 1500 మంది విద్యార్థులకు యూనిఫామ్,షూస్ అందించామని అన్నారు. విద్య పై పెట్టిన ఖర్చు విద్యార్థి భవిష్యత్తుకు దారి చూపుతోందని అసెం బ్లీలో ప్రస్తావించారు.

## గ్రామాభివృద్ధిలో అందర్నీ కలుపుకుపోతా

- సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల పరిధి లోని రామన్నపాలెం గ్రామంలో డ్రైనేజీ మరియు సైడ్ కాలువల పూడిక తీత పనులను పరిశీలించిన సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధిలో భాగంగా అందర్నీ కలుపుకొని పోతానని ప్రజాసేవ చేయడంలో సంతోషం సంతృప్తి ఉంటుందని గ్రామంలో ఉన్న సమస్యలన్నిటిని సాధ్యమైన మేరకు పరిష్కరిస్తా నని అందరి సహాయ సహకారాలతో గ్రామాభివృద్ధి చేస్తానని ఆమె పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గోపీచంద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుర్రాల బాలాజీ రెడ్డి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది బొబ్బి ళ్ళపాటి ఇమ్మానియేల్ బోల్లెపోగు ఇస్రాయెల్ తదితరులు పాల్గొన్నారు

## తహశీల్దార్ గా రాంప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



**నేలకొండపల్లి, మార్చి 30 ప్రజా జ్యోతి:** స్థానిక తహశీల్దార్ గా డి.రాంప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు తహశీల్దార్గా పని చేసిన వి.వెంకటేశ్వర్లు సింగరేణి బదిలీ య్యారు. కాగా ఖమ్మం రూరల్ తహశీ ల్దార్ గా పని చేస్తున్న రామ్ ప్రసాద్ ను నేలకొండపల్లి కి బదిలీ చేశారు. ఈమే రకు బాధ్యతలు స్వీకరించారు. ఆయన ను పలువురు అధికారులు, ప్రజాప్రతిని ధులు, కార్యాలయం సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఒక మధ్య తరగతి అమ్మాయి ఆకాశమే హద్దుగా విజయం

- బెంగళూరు స్థాయిలో మెరిసిన ఖమ్మం ఆణి ముత్యం
- అర్వపల్లి అఖిల నాగ రమ్య





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలో నివాసముంటున్న అర్వపల్లి నగేష్ తన మధ్యతరగతి కుటుంబం సమేతంగా నివాసం ఉంటూ, ఇద్దరు ఆడపిల్లలు అనే భావన లేకుండా చదివించడం జరిగింది. అదే పట్టుదల ఉంటే ఆకాశమే హద్దు అని, పేదరికం చదువుకు అడ్డుకాదని ఖమ్మం నగరానికి చెందిన అర్వపల్లి అఖిల నాగ రమ్య నిరూపించింది. అఖిల నాగ రమ్య జాతీయ స్థాయిలో నిర్వహించిన సి.ఎం.ఎ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి,బెంగళూరు స్థాయిలో తన సత్తా చాటింది. తద్వారా తన తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలాన్ని అందించి, ఖమ్మం జిల్లా పేరు మారు మోగేలా చేసింది. అఖిల నాగ రమ్య నగరంలోని,మామిళ్ళగూడెంలో నివాసముంటున్న అర్వపల్లి నగేష్ – శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె, వీరిది ఒక మధ్య తరగతి కుటుంబం, ఉన్న దాంట్లోనే సర్దుకుంటూ, నగేష్ తన ఇద్దరు కుమార్తెలను, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని,సంకల్పించారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో అఖిల ను,మామిళ్ళగూడెం లోని,మౌంట్ ఫోర్ట్ స్కూల్‌లో చేర్పించారు.1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివిన అఖిల,పదవ తరగతిలో 9.5 జి.పి.ఎ (సుమారు 960 పైగా మార్కులు) సాధించి, పాఠశాల టాపర్‌గా నిలిచింది. అనంతరం సాహితి జూనియర్ కాలేజీ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అఖిల, ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో 9.5 జి.పి.ఎ తో అగ్రస్థానంలో నిలిచింది. చదువుపై ఆమెకున్న అంకితభావాన్ని గుర్తించిన తల్లిదండ్రులు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆమెను గుంటూరులోని ప్రముఖ 'మాస్టర్ మైండ్' కాలేజీలో సి.ఎం.ఎ కోర్సులో చేర్పించారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించి, బెంగుళూరు లో జరిగిన గౌరవప్రదమైన వేదికపై ప్రశంసలు అందుకుంది. తల్లిదండ్రుల కష్టం నా విజయ రహస్యం, అంటూ, ఈ సందర్భంగా అఖిల నాగ రమ్య ఉద్వేగంతో మాట్లాడుతూ, తన విజయానికి ప్రధాన కారణం తన తల్లిదండ్రుల నిరంతర శ్రమ అని, పేర్కొన్నారు. మా నాన్న పడే కష్టం, మా అమ్మ ఇచ్చే ప్రోత్సాహం నన్ను,ఈ స్థాయికి చేర్చాయి. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, నేను ఈరోజు బెంగుళూరు స్థాయిలో గుర్తింపు పొందడం కేవలం నా తల్లిదండ్రుల త్యాగమే. వారికి నా విజయం అంకితం అని ఆనంద బాష్పాలతో తెలియజేసింది. సమాజానికి స్ఫూర్తి.బెంగుళూరు స్థాయిలో ప్రతిభ చాటడం ద్వారా అఖిల నాగ రమ్య ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. సంకల్పం ఉంటే ఎంతటి కష్టాన్నైనా అధిగమించి ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఆమె నిరూపించింది. అఖిల సాధించిన ఈ ఘనత పట్ల, తన చెల్లెలు అయిన యువ నాగ శ్రీ కూడా, గుంటూరు లో చార్టెడ్ అకౌంట్ కోర్సులో విద్యను అభ్యసించడం,అక్క బాటలోనే చెల్లె కూడా అంటూ,స్థానికులు,ఉపాధ్యాయులు, ఆమె బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదర్శ పంచాయతీ వైపుగా అభివృద్ధి జరగాలి



**నేలకొండపల్లి, మార్చి 30 ప్రజాజ్యోతి:** సుర్దేపల్లి పంచాయతీ ఆదర్శ పంచాయతీ గా అభివృద్ధి పనులు జరగాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని సుద్దేపల్లి పంచాయతీ లో సోమవారం పర్యటించారు. తొలుత గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పారిశుద్ధ్య పనుల పై పలు సూచనలు చేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయం లో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఆయన మాట్లాడారు... జిల్లాలోనే పంచాయతీ ని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందు కు పాలకవర్గం కృషి చేయాలని సూచించారు. ఉత్తమ పంచాయతీ అవార్డు పొందేలా అభివృద్ధి పనులు జరగాలని సూచించారు. పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరిడేపల్లి సుజాత, పంచాయతీ కార్యదర్శి రెమళ్ల నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు గరిడేపల్లి రామరావు. బండారుపల్లి వెంకటేశ్వరరావు, లక్ష్మణావు, మున్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## జామాయిల్ తోటలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**సత్తుపల్లి మార్చి30(ప్రజా జ్యోతి)** మున్సిపల్ పరిధిలోని కొమ్మేపల్లి సింగరేణి క్వార్టర్స్ ప్రాంతంలో గల జామాయిల్ తోటలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. మృతదేహం పూర్తిగా కుళ్లి పోయి,గుర్తు తెలియని స్థితిలో పురుషుడిగా గుర్తించారు. మృతుడు నీలం రంగు ప్యాంటు ధరించి,కుడి చేతికి ఎరుపు రంగు దారం కట్టుకొని ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అలాగే దవడ భాగంలో శాస్త్ర చికిత్స చేసిన ఆనవాళ్లు ఒక ఐరన్ ప్లేట్ ఉన్నట్లు సమాచారం. మృతుడి వయసు సుమారు 30 సంవత్సరాల లోపు ఉంటుందని, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి మృతదేహాన్ని తరలించా రు. ఈ వ్యక్తి గురించి ఏమైనా వివరాలు తెలిసినవారు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ 87126 59167,8722551362ను సంప్రదించాలి అని అన్నారు.

## విద్యార్థులు జాగ్రత్తగా ఉండండి

- ఎంఈఓ రాజేశ్వరరావు



**సత్తుపల్లి మార్చి30(ప్రజా జ్యోతి)** కొత్తూరు ప్రాంతంలో సరదా కోసం ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటనపై,సత్తుపల్లి ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు ఎంపీపీ, జడ్పీహెచ్ఎస్ ఎన్టీఆర్ నగర్ పాఠశాలలో విద్యార్థులకు పలు సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా ఉండవద్దని, విద్యార్థులు ఎవరు నీటి గుంతలు వైపు,చెరువుల దగ్గరకి,కాలువలు దగ్గరికి వెళ్ళవద్దని, మధ్యాహ్నం వేళ ఇంటిపట్టునే ఉండాలని, ఇంటి వద్ద ఉన్న నీటి సంపుల వద్దకు కూడా వెళ్లవద్దని,కరెంటు బోర్డులు వద్ద జాగ్రత్తగా ఉండాలని, తీవ్రమైన ఎండల దృష్ట్యా, మధ్యాహ్నం పూట ఆడకూడదని,ఇంట్లో మాత్రమే ఉండాలని వాళ్లు కు సూచనలు తెలియజేశారు. అలాగే ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈలాంటి సూచనలు అందజేయాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలు ఎటు వెళుతున్నారు గమనించాలని,చెప్పకుండా బయటికి వెళ్ళనీయవద్దని క్షణాల్లో ప్రాణాలు పోయే రోజులు ఉన్నాయి కాబట్టి, జాగ్రత్తగా ఉండాలని,తెలిసి తెలియని పిల్లలకు తల్లిదండ్రులు చక్కగా నేర్పాలని,ప్రేయర్ లో సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ శైల కుమారి, ప్రధానోపాధ్యాయులు యులు కృష్ణారావు, సత్యనారాయణరెడ్డి,ఇందిర, పద్మావతి,పద్మజ నరసింహారావు, శేషు, హరిలాల్ తదితరులున్నారు.

## హెల్మెట్ అనేది కేవలం చట్టం కోసం కాదు, మీ కుటుంబం కోసం

- ఇన్స్పెక్టర్ కరుణాకర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** హెల్మెట్ అనేది కేవలం చట్టం కోసం కాదు, మీ కుటుంబం కోసం ధరించాల్సిన రక్షణ కవచమని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ అన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వారితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలన్నారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సురక్షితమైన ప్రయాణాలను ప్రోత్సహించేందుకు ఖమ్మం పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట నిర్వహించారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో "హెల్మెట్ ఆన్.. లైఫ్ ఆన్" వంటి నినాదాలతో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుతూ, ప్రమాదాల సమయంలో తల గాయాలు కాకుండా హెల్మెట్ ఎలా రక్షిస్తుందో ఈ అవగాహన ద్వారా వివరించార.ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. మనకోసం, మన ఇంటి వాళ్లు ఎదురు చూస్తుంటారని, మన ప్రాణాలు మన కుటుంబానికి ఎంతో ముఖ్యమని గుర్తించుకోవాలని కోరారు.

## ఇందిరమ్మ గృహప్రవేశకార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ హీరాలాల్

**కారేపల్లి, మార్చి 30, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉమ్మడి భాగ్యనగర్ తండా గ్రామపంచాయతి గాజుల తండా గ్రామం లో పఠాన్ సైదా బీ, ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అయ్యింది సోమవారం గృహప్రవేశం చేశారు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ పాల్గొని పేదవారి ఆత్మ గౌరవలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం లోని ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం పనిచేస్తూ, అన్ని వర్గాల కలల సాధనకు కృషి చేస్తుందని, మరి కొన్ని రోజుల్లనే మరో విడత ఇందిరమ్మ ఇళ్ళు మరింత మంది లబ్దిదారులకు అందించే దానికోసం వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ అసెంబ్లీ లో ప్రభుత్వం నకు విన్నవించారాని తెలిపారు, ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు గాంధీ, మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, గుట్టకింది గుంపు మాజీ ఉప సర్పంచ్ గౌస్ పాషా, షేక్ అలీ, డీలర్ దళ్ సింగ్, రాంబాబు,పాషా, శ్రీను తదితరులు పాల్గొన్నారు



## నూతన తహసిల్దార్ ను సన్మానించిన మాణిక్యారం సర్పంచ్



**కారేపల్లి, మార్చి 30, ప్రజా జ్యోతి :** సింగరేణి నూతన తహసీల్దారుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఓరుగంటి వెంకటేశ్వర్లును మాణిక్యారం సర్పంచ్ భూక్యా పద్మ సోమవారం పుష్పగుచ్చం అందించి, శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండలంలో అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం డిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ ధారావత్ బద్దులాల్ తదితరులు పాల్గొన్నారు.

# పసిబిడ్డ తల్లులు పాటించవలసిన పద్ధతులు

- వేసవి వేడి నుండి పసిబిడ్డలను రక్షించుకోండి
- డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రస్తుతం పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని,చంటి పిల్లల ఆరోగ్య విషయంలో తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ శిశు వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ సూచించారు. చిన్నపిల్లల చర్మం చాలా సున్నితంగా ఉంటుందని,వేడిని తట్టుకునే శక్తిని త్వరగా కోల్పోతారని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో ఆయన తల్లిదండ్రులకు పలు కీలక సూచనలు చేశారు. పాలు పట్టే విషయంలో జాగ్రత్తలు ఎండల వల్ల పసిపాపలు త్వరగా డీహైడ్రేషన్ (నిర్జలీకరణ)కు గురయ్యే అవకాశం ఉంది.ఆరు నెలల లోపు పిల్లలకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టాలి. తల్లి పాలలోనే కావలసిన నీటి శాతం ఉంటుంది.బిడ్డకు దాహం వేస్తున్నట్లు గమనిస్తే (తరచుగా నోరు చప్పరించడం లేదా ఏడవడం) విరామం ఇస్తూ పాలు పట్టాలి.తల్లి కూడా తగినంత నీరు,ద్రవ పదార్థాలు తీసుకోవడం వల్ల బిడ్డకు పాలు సమృద్ధిగా అందుతాయి. ఎండ తీవ్రత నుండి రక్షణఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పిల్లలను బయటకు తీసుకురాకూడదు.అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు వాయిదా వేసుకోవడం ఉత్తమం.పిల్లలకు వదులుగా ఉండే కాటన్ (నూలు) దుస్తులు మాత్రమే వేయాలి. ఇవి గాలి ఆడేలా ఉండి, చెమటను పీల్చుకుంటాయి.గాలి వెలుతురు – పడకగది నిర్వహణ

**గాలి తగిలే ప్రదేశం:** పిల్లలను ఉక్కపోతగా ఉండే గదుల్లో ఉంచకూడదు. కిటికీలు తెరిచి ఉంచి గాలి ప్రసరణ (Ventilation) సరిగ్గా ఉండేలా చూడాలి.

**పడకగది:** ఎండ నేరుగా తగిలే గదుల్లో కాకుండా, చల్లగా ఉండే గదుల్లో పిల్లల పడకను ఏర్పాటు చేయాలి.

**(వేడి గాలులు):** బయటి నుండి వచ్చే వేడి గాలులు, (వడగాల్పులు) నేరుగా బిడ్డకు తగలకుండా కిటికీలకు పరదాలు లేదా చల్లటి తెరలు వాడాలి.తడి గుడ్డతో స్పంజ్ బాత్ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి బిడ్డ అసౌకర్యంగా ఫీల్ అవుతుంటే,శుభ్రమైన మెత్తని గుడ్డను నీటిలో తడిపి బిడ్డ ఒంటిని తుడుస్తూ ఉండాలి.ఇది శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచుతుంది. అయితే, నీరు మరీ చల్లగా ఉండకూడదు, సాధారణ ఉష్ణోగ్రతలో ఉండాలి.తల్లిదండ్రులకు ముఖ్య గమనిక పిల్లలు మూత్రం తక్కువగా పోస్తున్నా, నీరసంగా ఉన్నా లేదా కళ్ళు లోతుకు పోయినట్లు అనిపించినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.పౌడర్లు, క్రీముల వాడకం తగ్గించి చర్మాన్ని పొడిగా ఉంచేందుకు ప్రయత్నించాలి.పిల్లల ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది.చిన్నపాటి జాగ్రత్తలతో వారిని వేసవి తాపం నుండి రక్షించుకోవచ్చు," అని డాక్టర్ ప్రదీప్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంతర్జాతీయ జీరో వేస్ట్ డే పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి అంతర్జాతీయ జీరో వేస్ట్ డే పోస్టర్ ను సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో వైల్డ్ లైఫ్ చాలా పెరిగిందని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అధికంగా వాడటం వల్ల వైల్డ్ లైఫ్ దెబ్బతింటుందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ జీరో వేస్ట్ డే భారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జీరో వేస్ట్ కాన్సెప్ట్ పై ఉచితంగా ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నివారించడం, తడి, పొడి చెత్త వేరు వేరుగా సేకరించడం, రీ యూజబుల్ బాక్స్, బాటిల్స్ వినియోగం వల్ల చాలా మంచి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలపై ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి

- కే నరేంద్ర.



**కారేపల్లి, మార్చి 30, ప్రజా జ్యోతి:** ఆశా వర్కర్స్ చలో హైదరాబాద్ సందర్భంగా అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి హైదరాబాదు ఏ ఒక్క ఆశ వర్కర్ వెళ్లకుండా గృహా, పోలీస్ స్టేషన్ల వద్ద పోలీసులు నిర్బంధించడం రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని, ముఖ్యమంత్రి చెప్పుకుంటున్నట్లు ప్రజాపాలన కిందకు రాదని అప్రజాస్వామికంగా వ్యవహరించడమే అవుతుందని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర విమర్శించారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధ అధ్యక్షతన జరిగిన రాస్తారోకోని ఉద్దేశించి కే. నరేంద్ర మాట్లాడుతూ అందరికీ తనను కలిసేందుకు అనుమతి ఇస్తానని, సమస్యలు వింటానని, పరిష్కరిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యలు చర్చకు పెట్టాలని వివిధ రంగాల కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునివ్వగా అనుమతి ఇచ్చినట్టే ఇచ్చి ఎవరు హైదరాబాద్ రాకుండా పోలీసులను ఉపయోగించి నిర్బంధించడం దుర్మార్గమైన చర్య, ఆశ వర్కర్స్ అడుగుతున్నది గొంతెమ్మ కోరికలు కావని కనీసమైన హక్కులని ఫిక్స్డ్ వేతనం, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గత సమ్మె కాలపు హామీలు నెరవేర్చడం, కార్మికులుగా గుర్తించాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలనే డిమాండ్లతో కూడిన వినతి పత్రం ధర్నాకు చాలా రోజుల ముందుగానే ఇచ్చారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఆశాల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల సమ్మెలోకి వెళ్లే పరిష్కరించుకోవాల్సి వస్తుందని నరేంద్ర హెచ్చరించారు. ఈ రాస్తారోకోలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు వాంకుడోత్ కమల, ఉపాధ్యక్షురాలు జంగా కళ్యాణి, సరస్వతి, చంద్రమ్మ, దేవి, మేదరి కుమారి,పద్మ, భారతి, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అలంకారప్రాయంగా స్త్రీ టీ క్యాంటీన్



కారేపల్లి,మార్చి 30, ప్రజా జ్యోతి :తెలంగాణలో మహిళా స్వయం సహాయక బృందాలను(SHG)ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం మహిళా శక్తి క్యాంటీన్లను(స్త్రీ టీ క్యాంటీన్లు) ఏర్పాటు చేసింది. అయితే అవి కొన్నిచోట్ల కేవలం అలంకారప్రాయంగానే మిగిలిపోతున్నాయి. క్షేత్రస్థాయిలో మహిళలకు నిజమైన ఉపాధిని కల్పించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించి ఈ క్యాంటీన్లను మహిళ స్వయం సహాయక సంఘాల(SHG)సభ్యులే నిర్వహించేలా ప్రభుత్వ కార్యాలయాలు,నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే ప్రదేశాలలో ఏర్పాటు చేశారు. ఈ క్యాంటీన్ల ద్వారా నిర్వాహక మహిళలకు స్వయం ఉపాధి లభించడమే కాక అదనపు ఆదాయం చేకూరుతుంది.సింగరేణి మండలంలో రెండు చోట్ల స్త్రీ టీ క్యాంటీన్లను ఏర్పాటు చేయగా, మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన క్యాంటీన్ మాత్రం ఎప్పుడూ మూతపడే ఉంటుంది.ఇతర చోట్ల మహిళలు ఈ క్యాంటీన్లను విజయవంతంగా నడుపుతూ ఇంటికి అదనపు ఆదాయాన్ని సమకూర్చుకుంటుండగా ఇక్కడి నిర్వాహకుల తీరుపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సింగరేణి ఐకెపి ఎపిఎం పిడమర్తి వెంకటేశ్వర రావును వివరణ అడగగా 8 నెలల కిందట ప్రారంభించిన ఈ క్యాంటీన్ను సదరు స్వయం సహాయక సంఘ సభ్యురాలు సక్రమంగా నిర్వహించడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. కారేపల్లి లోని రెండు స్త్రీ టీ క్యాంటీన్లకు సామాజిక పెట్టుబడి నిధి(సీఐఎఫ్)నుండి బ్యాంకు ద్వారా ఒక్కొక్కరికి రూ.1,50,000లు రుణం(ఆర్థిక సహాయం)ఇచ్చి ఈ క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న క్యాంటీన్ సక్రమంగానే నడుస్తుందన్నారు.ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న క్యాంటీన్ను వేరే స్వయం సహాయక సంఘం సభ్యురాలుకు త్వరలో అప్పగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండా

- అభివృద్ధి సంక్షేమం దిశగా బడ్జెట్
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక అభివృద్ధి సంక్షేమమే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2026–27ను ₹3.24 లక్షల కోట్లతో ప్రవేశపెట్టి ఈ బడ్జెట్‌లో సంక్షేమం, వ్యవసాయం,నీటిపారుదలపై దృష్టి పెట్టారని అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ప్రజల రుణం ₹6 లక్షల కోట్లకు చేరినా ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అంగన్వాడి పిల్లలకు పౌష్టికాహారం అందించే దిశగా తొలిముద్ద పథకం అమలు చేయడం జరిగింది అని అన్నారు.అందులో భాగంగా ఉదయాన్నే పిల్లలకు అల్పాహారం కింద ఉప్మా,కిచిడి అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే గిగ్ వర్కర్ల రక్షణ బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది అని దీని ద్వారా గిగ్ వర్కర్ లకు ఫెన్షన్, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రుల పోషణ బిల్లను ప్రవేశ పెట్టి ఆమోదించడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా తల్లిదండ్రులను చూడని ఉద్యోగుల జీతాల్లో నెలకు 10,000 కట్ చేసి తల్లిదండ్రులకు అందించడం జరుగుతుందని తెలిపారు. బీర్ఎస్ 10సంవత్సరాల్లో ప్రజలకు ఏమీ చేయలేదని విమర్శించారు. ఉచిత బియ్యం, 200 యూనిట్ల విద్యుత్,రాష్ట్రంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా 1.15 కోట్ల కుటుంబాలకు ₹5 లక్షల ఇన్సూరెన్స్‌లు అమలు చేస్తున్నామని,పాఠశాల స్థాయి విద్యార్థుల నుండి ఇంటర్ కళాశాల విద్యార్థులకు అల్పాహారం,మధ్యాహ్న భోజనం,ఎన్నికల హామీలు ఆరు(6) గారంటీలకు భారీగా నిధులు సమకూర్చారని ఉద్యోగులందరికీ 1.2 కోట్ల ఇన్సూరెన్స్ మరియు క్యాష్‌లెస్ హెల్త్ కార్డ్ పథకం ద్వారా మరియు యువతకు ఉపాధిని అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ,అడ్వాన్స్ సెంటర్ ల ఏర్పాటుకు నిధుల కేటాయింపు తద్వారా హామీలు నెరవేర్చుతున్నామని అన్నారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అపారమైన విజ్ఞానవంతులు అని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.నేడు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం భట్టి విక్రమార్క అత్యుత్తమ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారనీ దాన్ని చూసి ఓర్వలేక, అంశాలవారీగా చర్చించే దమ్ము లేక ప్రతిపక్షాలు ఆయనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు.సమర్థులైన నాయకులను గౌరవించడం నేర్చుకోకపోతే ప్రతిపక్షాలకు కాలమే సమాధానం చెబుతుంది అని హెచ్చరించారు.

## బాధ్యతతో సురక్షితమైన ప్రయాణం సాగించాలి

- ఇన్స్పెక్టర్ బాలకృష్ణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రతి ఒక్కరూ బాధ్యతతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం సాగించాలని ఇన్స్పెక్టర్ బాలకృష్ణ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ నిర్వహిస్తున్న మూడోవ విడత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో ఎన్టీఆర్ సర్కిల్ లో వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ అతి వేగం.. మద్యం మత్తు ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రోడ్డు ప్రమాదాలు



జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి,బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. పోలీస్ శాఖ జిల్లాలో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై దృష్టి సారించిందని, కాబట్టి తమవంతు భాధ్యతగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు.

# మధిరలో మున్సిపాలిటీ కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ

- **మల్లు నందిని విక్రమార్క**



**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక-విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క ఆధ్వర్యంలో మధిరలోని భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.తన కుమారుడి వివాహ శుభ సందర్భంగా మధిర పట్టణ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బందికి నూతన వస్త్రాలను బహుకరించారు. పట్టణ పరిశుభ్రత, అభివృద్ధిలో మున్సిపల్ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారు అహర్నిశలు శ్రమించి ప్రజలకు సేవ చేస్తున్నారని ఈ సందర్భంగా నందిని విక్రమార్క కొనియాడారు. వారి సేవలకు గుర్తింపుగా, కృతజ్ఞతగా ఈ చిన్న కానుక అందజేస్తున్నామని ఆమె తెలిపారు.త్వరలో ఖమ్మం పట్టణంలో తమ కుమారుని వివాహ రిసెప్షన్ అంగరంగ వైభవంగా జరగనుందని, మధిర పట్టణం, మండలం, నియోజకవర్గ ప్రజలందరూ కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆమె సాదరంగా ఆహ్వానించారు.నూతన వస్త్రాలు అందుకున్న కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. తమను గుర్తించి, గౌరవించినందుకు మల్లు నందిని విక్రమార్కకు, భట్టి విక్రమార్క కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కొనధని కుమార్, కమిషనర్ సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ నాయకులు మిరియాల వెంకట రమణ గుప్తా, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయిలూరి సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవి కుమార్, దుంప వెంకటేశ్వరరెడ్డి, చిలివేరు బుచ్చి రామయ్య, నిడమానూరి వంశీ కృష్ణ, పారుపల్లి విజయ్ కుమార్ తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మధిర మార్కెట్ యార్డును మరింత అభివృద్ధి చేస్తాం

- **చైర్మన్ బండారు నరసింహారావు**



**మధిర ప్రజా జ్యోతి** మధిర మార్కెట్ యాడ్ కార్యాలయం నందు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బడ్జెట్ ఆదాయ వ్యయాల గురించి పలు అంశాలపై చర్చించినారు అంతేకాక మార్కెట్ యాడ్ ను రెగ్యులర్ మార్కెట్ చేయుటకు గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అనుమతించినందున ఆయన కి కమిటీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మార్కెట్ యార్డ్ ను భట్టి విక్రమార్క కృషితో అన్ని విధాల అభివృద్ధి చేస్తామని అన్నారు,ఈ రభి పంటను మార్క్ పెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సెక్రటరీ కె చంద్రశేఖర రావు,సూపర్వైజర్ డి దినేష్ కుమార్, వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్లు వేమిరెడ్డి అనురాధ, గుడేటి బాబురావు, తూములూరి రాజా,వంగల రామారావు,వేల్పుల చెంచయ్య, యన్నం పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన హై కేర్ హాస్పిటల్స్ వారి రెండు రాష్ట్రాల స్థాయి క్రికెట్ పోటీలు

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో గత నెల రోజులుగా కొనసాగిన హై కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రాష్ట్రాల స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ నేడు ఘనంగా ముగిసింది. రెండు రాష్ట్రాల నుంచి భారీగా జట్లు పాల్గొనడంతో ఈ పోటీలు క్రీడాభిమానులను ఆకట్టుకున్నాయి.ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ లో జట్లు క్రీడాస్ఫూర్తితో పోటీ పడగా, ఫైనల్ మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగాయి. చివరకుమొదటి స్థానం – వేమిరెడ్డి వెంకటరెడ్డి మెమోరియల్, బుచ్చిరెడ్డిపాలెం జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది.రెండవ స్థానం – వినోద్ 11 జట్టుమూడవ స్థానం – హోమ్ గ్రౌండ్స్ నాలుగవ స్థానం – జమలాపురంఐదవ స్థానం – విజయ వాడఆరవ స్థానం –రామానుజవరం జట్లు కైవసం చేసుకున్నాయి.ఈ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించడంలో దాతల సహకారం ఎంతో ముఖ్యపాత్ర పోషించింది. ముఖ్యంగా భీమవరం గ్రామానికి చెందిన కేపిఆర్ హోమ్స్ అధినేత యరమల పూర్ణచంద్రారెడ్డి అందించిన ఆర్థిక సహాయం మరియు ప్రోత్సాహం విశేషంగా నిలిచింది. అలాగే హై కేర్ హాస్పిటల్స్ అధినేతలు జంగా నవీన్ రెడ్డి జంగా ప్రవీణ్ రెడ్డి పోటీల నిర్వహణలో పూర్తి స్థాయిలో సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ టోర్నమెంట్‌ను సమర్థవంతంగా నిర్వహించిన యువతపై స్థానికులు ప్రశంసలు కురిపించారు. వారి కృషి, సమన్వయం, క్రమశిక్షణ వల్లే పోటీలు ఎటువంటి అవాంతరాలు లేకుండా సజావుగా సాగాయని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా మ్యాచ్‌లను నిష్పాక్షికంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించిన అంపైర్ల సేవలను కూడా ప్రత్యేకంగా అభినందించారు.ఈ టోర్నమెంట్ లో సుమారు 60 జట్లు పాల్గొనడం విశేషంగా నిలిచింది. పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు హాజరై మ్యాచ్‌లను ఆస్వాదించారు. ఇలాంటి రెండు రాష్ట్రాల స్థాయి పోటీలు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాభివృద్ధికి తోడ్పడటమే కాకుండా యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే మంచి వేదికగా నిలుస్తాయని క్రీడాభిమానులు అభిప్రాయపడ్డారు.



# ఆశాలకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- **సిఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు డిమాండ్**



**ఎర్రుపాలెం, ప్రజా జ్యోతి** ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఆశా కార్యకర్తలు శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు లేదా, పోరాటాలను అణిచివేయాలని చూస్తే ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో తమ సమస్యల పరిష్కారం కొరకు ఆశ వర్కర్లు నిర్వహించిన చలో హైదరాబాద్ నందు శాంతియుత కార్యక్రమాన్ని అడ్డుకోవడం,కార్మిక నాయకులను,ఆశలను నిర్బంధించడాన్ని అరెస్టులు చేయడాన్ని,రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తూ మండల కేంద్రమైన ఎర్రుపాలెం రింగ్ సెంటర్ వద్ద సీఐటీయూ కో కన్వీనర్ దూదిగం బసవయ్య అధ్యక్షతన జరిగిన రాస్తారోకో కార్యక్రమాన్ని ఆశాలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ అనేక పోరాటాలు ఆశ వర్కర్ల చేశారని సమస్యలను పరిష్కరించకపోవడంతో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వచ్చిందని అన్నారు. జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్‌డ్ వేతనం గా 26 వేల రూపాయల ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ తో హైదరాబాద్ బయలుదేరిన ఆశా కార్యకర్తలను ఎక్కడికక్కడ నిర్బంధించి అరెస్టులు చేయటం ఖండిస్తున్నామని అన్నారు. అడుగడుగునా పోలీసుల అడ్డుకున్న అన్ని రకాల నిర్బంధాన్ని చేదించి హైదరాబాద్ ధర్నా చౌక్ చేరుకొని కార్యక్రమం విజయవంతం చేశారని వారి ఆవేదనకు నిదర్శనం అన్నారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడి ప్రజాపాలన అందిస్తామన్న ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని అడిగినందుకు ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తు ఖూని చేసిందని విమర్శించారు.కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సరైన విధంగా స్పందించకపోతే భవిష్యత్తులో ఉధృత పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు నంద్రు సుధారాణి వెంకట రమణ,సంధ్య రాణీ, రమాదేవి,ధనలక్ష్మి , నాగమణి,అంగోతు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మహాజన సభ




**చింతకాని మర్చి 30ప్రజాజ్యోతి ప్రతినిధి :** నాగులవంచ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఈరోజు మహాజన సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎ ఎమ్ సి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా AMC చైర్మన్ మాట్లాడుతూ, నాగులవంచలో నష్టాల్లో ఉన్న వ్యవసాయ సహకార సంఘాన్ని లాభాల దిశగా తీసుకెళ్లడంలో సభ్యులు మరియు కార్యదర్శి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అలాగే సహకార సంఘానికి రాష్ట్ర స్థాయి అవార్డులు రావడం గర్వకారణమని తెలిపారు.అదేవిధంగా రైతుల ప్రయోజనార్థం మార్కెట్ యార్డు ద్వారా నాగులవంచ సహకార సంఘం పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై AMC చైర్మన్ స్పందిస్తూ, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారితో మాట్లాడి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగులవంచ సర్పంచ్ నారగాని రాంబాయి , ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్ , తిమ్మినేని పాలెం సర్పంచ్ కొమ్ము ప్రభు , పర్సన్ ఇన్ చార్జ్ సందీప్ కుమార్ , సంఘ కార్యదర్శి యలముడి శ్రీనివాసరావు సంఘం సిబ్బంది మరియు సభ్యులు పాల్గొన్నారు.

# లింగాల సర్పంచ్ కృష్ణకు మాజీ ఎంపీ నామ పరామర్శ



**కల్లూరు మార్చి 30 ప్రజా జ్యోతి** కల్లూరు మండలం లింగాల గ్రామ సర్పంచ్ వేము కృష్ణ తండ్రి అజరయ్య ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ విషాద వార్త తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెంటనే స్పందించి సర్పంచ్ కృష్ణకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా అజరయ్య మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసిన మాజీ ఎంపీ నామ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.

# నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం... కమల్

**సత్తుపల్లి మార్చి30(ప్రజా జ్యోతి )** నిరుపేదలు అభివృద్ధి చెందేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు,నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంలో, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత తో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కాలంలో కూడా ఇందిరమ్మ కాలనీ వచ్చి,నిరుపేదలు సొంత ఇంటి కల నెరవేర్చారని, సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇప్పుడు కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం, గృహప్రవేశం చేయటం, సంతోషంగా ఉందని,ఏదైనా కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి ఒక్కరు లబ్ధి పొందుతున్నారని,రాష్ట్ర మంత్రులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఇంటి యజమానులకు నూతన వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,సన్నీ, వేములపల్లి మధు,కాంగ్రెస్ నాయకులు అభిమానులు ఉన్నారు.

